


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 79 గురువారం 20-03-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

**బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్,మార్చి19:** అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. పదేళ్లపాటు– భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాథంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీ–లు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు' అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,మార్చి19:** దేశీయంగా బంగారం ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భారీ డిమాండ్ కారణంగా ఇటీవల రూ.90 వేల మార్కు దాటేసిన పసిడి.. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో రూ.92 వేల మార్కుకు చేరువైంది. 10 గ్రాముల స్వచ్ఛమైన ధర బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరినట్లు– ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. వివాహాల సీజన్ కావడం దేశీయంగా బంగారానికి డిమాండ్ పెరిగినట్లు– పేర్కొంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల ధర రూ.91,150 పలుకుతోందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు, అమెరికా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి నెమ్మదించడం కూడా పసిడివైపు పెట్టుబడులు మళ్లేందుకు దోహదం చేస్తున్నాయి. దీంతో అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర మంగళవారం రూ.91,250గా ఉండగా.. బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం కూడా 10 గ్రాములు రూ.91,500 పలుకుతోంది. అటు– అంతర్జాతీయ మార్కెట్‌లో నూ స్పాట్ గోల్డ్ ఔన్సు 3039 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 3045 డాలర్లకు చేరింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ట్రంప్ అధికారంలోకి వచ్చాక నెలకొన్న వాణిజ్య భయాలు సురక్షిత పెట్టు–బడి సాధనంగా భావించి బంగారం పెట్టు–బడులపై మొగ్గు చూపుతున్నారు.

# హామీలకు గ్యారెంటీ!

### మొత్తం బడ్జెట్ రూ.3,04,965 కోట్లు.. ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకే రూ.లక్ష కోట్లు

**ఆరు హామీలతోపాటు యువ వికాసానికి నిధులు**

**5 లక్షల మంది యువతకు ఒక్కొక్కరికి 3 లక్షలు**

**సమీకృత గురుకులాలకు 2900 కోట్లు**

**ఇందిర గిరి జల వికాసానికి 600 కోట్లు**

**ఇటీవల ప్రారంభించిన పథకాలకు కేటాయింపులు**

**బడ్జెట్లో రైతులు, యువత, మహిళలకు ప్రాధాన్యం**

**కూలీలకు 600 కోట్లతో ఆత్మీయ భరోసా**

**ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం.. 12,571 కోట్లు**

**విద్యా రంగానికి పెద్దపీట.. ఎమ్మెల్యేలకూ నిధులు**

**అంచనాలకు దూరంగా పన్ను, పన్నేతర రాబడి**

**కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, వాటాల్లో ఊరట**

**2025-26 బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క**



**తొలి సమయం హైదరాబాద్, మార్చి 19:** రైతుకు భరోసా, బోనస్! రైతు కూలీలకు చేయూత! మహిళలకు మహాలక్ష్మి.. గృహ జ్యోతి! యువతకు రాజీవ్ యువ వికాసం! నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు.. కల్యాణ లక్ష్మి.. ఆరోగ్యశ్రీ! వెరసి.. ఎన్నికల ముందు హామీ ఇచ్చి.. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు ప్రభుత్వం బడ్జెట్లో నిధుల గ్యారెంటీ ఇచ్చింది! ఆయా పథకాలకు తగినన్ని నిధులు కేటాయించింది! విద్యకు పెద్దపీట వేసింది! ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమానికే ఐదో వంతు నిధులను కేటాయించింది! యువతకు ఉపాధి చూపుతూ.. రైతుకు 'భరోసా' కల్పిస్తూ.. మహిళల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను తీర్చిదిద్దింది. సంక్షేమానికి, అభివృద్ధికి జోడు గుర్రాల తరహాలో ప్రాధాన్యమిచ్చింది! 2025–26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)ను శాసనసభలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కబీ శాసన మండలిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం ప్రవేశపెట్టారు. మొత్తం వ్యయాన్ని రూ.3,04,965 కోట్లుగా ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లు. అలాగే, జీతాలు, పింఛన్లు, ఇతరత్రా ఖర్చుల వంటి నిర్వహణ పద్దు రూ.1,30,154 కోట్లు కాగా.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులిచ్చే ప్రగతి పద్దు రూ.1,74,811 కోట్లు!! ప్రస్తుత (2024–25) ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం గత ఏడాది రూ.2,91,159 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే, ఆశించిన మేర ఆదాయం రాకపోవడం, వ్యయాన్ని కూడా తగ్గించుకోవాల్సి రావడంతో ఈ బడ్జెట్‌ను రూ.2,65,934 కోట్లకు కుదించింది. అయినా.. రూ.39,030 కోట్ల (14.67%)ను పెంచి ఈ ఏడాది బడ్జెట్‌కు రూపకల్పన చేసింది. బడ్జెట్‌లో విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయం, సాగునీటి పారుదల, పురపాలక– పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ రంగాలకు ప్రాధాన్యమిచ్చింది. సర్కారు ఆరు గ్యారెంటీలతోపాటు ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకే రూ.1,04,329 కోట్లను కేటాయించింది. మొత్తం బడ్జెట్లో ఇది 34.21 శాతం కావడం గమనార్హం. ఇందులో ఆరు గ్యారెంటీ (రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యానికి బోనస్, ఆరోగ్యశ్రీ, సబ్సిడీ సిలిండర్, ఆత్మీయ భరోసా)లకే రూ.56,084 కోట్లు ఖర్చు చేయనున్నట్లు పేర్కొంది. వీటితోపాటు రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా గురుకులాలు, 100 శాతం సౌర శక్తి గ్రామాలు, ఇందిరా గిరి జల వికాసం, టూరిజం ప్రాజెక్టులు, నగరాభివృద్ధి పథకాలకూ నిధులు కేటాయించింది. నిజానికి, ఇవన్నీ కొత్త పథకాలే అయినా.. బడ్జెట్‌కు ముందే వీటిని ప్రారంభించేసింది. అందుకే, ఈ బడ్జెట్లో తొలిసారిగా నిధులు కేటాయించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందించే 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ఇటీవల ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 5 లక్షల మందికి ఉపాధి కల్పించడానికి ఈ బడ్జెట్లో ఆయా సంక్షేమ శాఖల ద్వారా రూ.6000 కోట్లు ఖర్చు చేస్తామని స్పష్టం చేసింది. అలాగే, అన్ని కులాల విద్యార్థులూ ఒకే చోట చదువుకునేలా నియోజకవర్గానికో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన సర్కారు.. ఇటీవల కొన్నిటికి శంకుస్థాపనలు కూడా చేసిన విషయం తెలిసిందే. అందుకే, వీటి నిర్మాణానికి ఏకంగా రూ.2,900 కోట్లను కేటాయించింది. గ్రామాల్లో నూటికి నూరు శాతం సౌర వెలుగులు విరజిమ్మే పథకానికి రూ.1500 కోట్లు కేటాయించింది. సీఎం రేవంత్ రెడ్డి గ్రామం కొండారెడ్డిపల్లి, కేసీఆర్ గ్రామం ఎర్రవల్లి వంటి గ్రామాలను 100 శాతం సౌరశక్తి గ్రామాలుగా మార్చాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇక, గిరిజన రైతులకు సోలార్ పంపు సెట్లను అందించే 'ఇందిర గిరి జల వికాసం' పథకానికి ఈసారి నిధులు కేటాయించింది. అయితే, రాబోయే నాలుగేళ్లలో రూ.12,600 కోట్ల ఖర్చుతో 2.1 లక్షల పంపుసెట్లను అందించే ఈ పథకానికి ఈ ఏడాది కేవలం రూ.600 కోట్లనే కేటాయించడం గమనార్హం. ఇక, బడ్జెట్‌కు ముందే అమల్లోకి తెచ్చిన మరో పథకం 'ఇందిర ఆత్మీయ భరోసా'! దీనిని ఫిబ్రవరి 26న ప్రారంభించింది. ఈ పథకం కింద వ్యవసాయ రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించింది. మొదటి దశలో 18,180 మంది లబ్ధిదారులకు రూ.6000 చొప్పున అందజేసింది. ఈ పథకానికి బడ్జెట్లో తొలిసారిగా రూ.600 కోట్లను కేటాయించింది. అంటే, రాబోయే ఆర్థిక సంవత్సరంలో 5 లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఈ పథకాన్ని వర్తింపజేయనుందని తెలుస్తోంది!! బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి, విద్యకు పెద్దపీట వేసింది. నిరుపేదలకు ఇంటిని నిర్మించి ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.12,571 కోట్లను కేటాయించింది. బడ్జెట్లో విద్యకు రూ.23,108 కోట్లు ఇచ్చింది. యంగ్ ఇండియా స్కూళ్లు, కాలేజీలు, వర్సిటీలకు కేటాయించిన నిధులు, డైట్ చార్జీలు దీనికి అదనం. అలాగే, యువతకు నియోజక వర్గానికో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇక, రూ.2000 ఆసరా పింఛనును 4000కు పెంచుతామని ప్రకటించినా.. ఈసారి బడ్జెట్లో కేటాయింపులు పెద్దగా పెంచలేదు. ఈసారి 'నగరాభివృద్ధి' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి.. దానికి వెయ్యి కోట్లు కేటాయించింది. ఈ ఏడాది ఎమ్మెల్యేలకూ భారీగానే నిధులు రానున్నాయి. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం (సీడీపీ) కింద బీఆర్‌ఎస్ హయాంలో కేవలం 800 కోట్లు మాత్రమే కేటాయించగా.. ఈసారి బడ్జెట్లో ఏకంగా 3,300 కోట్లు కేటాయించడం గమనార్హం.

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

**నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది**

**అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు**

**బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్**



**తొలి సమయం హైదరాబాద్,మార్చి19:** ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు– అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు–క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ– కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు– ఉందని కేటీ–ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు– పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ–లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్‌ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు– కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు.

## అనర్హులకే బిపిఎల్ ప్రయోజనాలు

**రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది**

**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,మార్చి19:** రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

## క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

**ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్**

**వైద్య పరీక్షల కోసం తరలింపు**

**ఫ్లోరిడా,మార్చి19:** ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు. తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

**- 2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం**

**- తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం - సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ**

**తొలి సమయం హైదరాబాద్,మార్చి19:** అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు–కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు–బడుల ఒప్పందం చేసుకుంది.



ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో

ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు–బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ– సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

## రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను ఆవిష్కరించిన

# హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



**తొలి సమయం, వరంగల్ మర్చి 20:** స్వతంత్ర సమరయోధులు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 21, 2025 తేదీ శుక్రవారం రోజున ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో, మార్చి 21, 2025 తేదీ శుక్రవారం రోజున గవర్నమెంట్ హాస్పిటల్ పరకాలలో, హనుమకొండ జిల్లాలో, మార్చి 23, 2025 తేదీన ఆదివారం రోజున ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో ఉదయం. 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ మూడు రక్తదాన శిబిరాల నిర్వహణకు సంబంధించిన పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య( ఐ.ఏ.ఎస్) మేడం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రావిణ్య మేడం మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం " గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ " సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి వాలంటరీ ల సహకారంతో మొత్తం 150 రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాము. 18 - 60 సంవత్సరాల వారు ఆరోగ్యంగా ఉన్న స్త్రీ, పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105, కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108, బొట్టు కమలాకర్ 9951751796, గజ్జెల సుమన్ 9494804438, అలువల పృథ్వి 7993997791, ఉప్పరపల్లి రాజ్ కుమార్ 9032714136, మునిగాల రాంప్రసాద్ 9959966257, %ఖా% ముస్తఫా 8639865411, ఊరటి రవికుమార్ 9885795510, మోడం రాజశేఖర్ 9000363432, మండల భూపాల్ 9955004419, అల్లాడి సాయిరామ్ 8008517442 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్మశాన మట్టి పోసి ఓ వెంచర్లో ప్లాట్లు అమ్మకాలు

**- కొనుక్కున్న తర్వాత లబోదిబో అనడమే ప్రజలారా**

**- లక్షలు పోసి కొన్న స్మశానంలో ఇల్లు కట్టినట్టేనట - సుజాతనగర్లో హాట్ టాపిక్ గా ఆ వెంచర్**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మార్చి 19** అనుమతులు లేకుండానే అన్నీ ఉన్నాయి అంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారుల అమ్మకాలు అధికారుల అండదండలు ఉన్నాయట అనుమతులతో మాకేంటి అంటూ రెచ్చిపోతున్న రియల్ మాఫియాఅధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఊపందుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆకర్షణమీయమైన బ్రోచర్లు చూస్తే అంత శూన్యమే వివరాలలోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ గ్రామంలో అక్రమ వెంచర్లు వేసి అమాయకుల జేబులు కాళీ చేస్తున్నారు. సుజాతనగర్ మండలంలో అనేక అక్రమ వెంచర్లు అక్రమ నిర్మాణాలు ఊపొందుకున్నాయి అనుమతులతో మాకేంటి మాకు నచ్చింది మేము చేసుకుంటాం పోతాం అన్న రీతిలో చెలరేగిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు. ఇంత జరుగుతున్న మండల అధికారులకు తెలవకుండా ఉంటుందా అని సందేహం వెలవెత్తుతున్న ప్రజలు. వ్యవసాయ భూములలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పంట పొలాలను చదును చేసి ప్లాట్లుగా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. సుజాతనగర్ గ్రామపంచాయతీ పరిధిలో గతంలో ఒక భవన నిర్మాణం జరిగింది. దానికి సంబంధించి నా ప్రభుత్వ స్థలాన్ని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో కొనుగోలు చేసిన వారే అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి అందరూ గమనిస్తూనే ఉన్నారు అయినాప్పటికీ ఓసి బీసీలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. సుజాతనగర్ మండలంలో ఎక్కడ చూసినా భూతగాదాలతో నిత్యము పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతూనే ఉంటారు దానికి కారణం ఇటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు. ఎవరికి నచ్చిన తిరుగా వాళ్ల ప్లాట్లుగా చేసి అమ్ముకుంటారు. తర్వాత కొన్నవాళ్లు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఈ మండలంలో జరుగుతున్నాయి. అమాయక ప్రజలను మోసం చేస్తూ అనుమతులు లేని వెంచర్లు వేస్తున్న వ్యాపారస్తులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు. ఫ్లాట్లు కొనడానికి ఎన్నో మాయమాటలు చెప్పి అమాయకులకు అమ్మిన తర్వాత కొన్నవారికి పట్టపగలే చుక్కలు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు ఈ అక్రమ వెంచర్లను వేసే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లుకు చట్టబద్ధత,ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడం హర్షణీయం

**రాజీవ్ యువ వికాసం తో యువకులకు ఉపాధి కల్పన**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు దేవి ప్రసన్న,,,,,**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం మార్చి 19** రాష్ట్ర బడ్జెట్ 2025-26 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకువచ్చినటువంటి బడ్జెట్ మహిళలకు నిరుద్యోగులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు దృష్టిలో పెట్టుకొని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, అసెంబ్లీలో బీసీ బిల్లుకు చట్టబద్ధత,ఎస్సీ వరీగకరణకు ఆమెదం తెలపడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న అన్నారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత,ఎస్సీ వర్గీకరణకు ఆమోదం,రూ 3.04 లక్షలకోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల తెలంగాణ మార్చితే...సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో బంగారు తెలంగాణగా సాకారం అవుతుందని,ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీగా అమలు చేస్తుందని, ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రభుత్వంపై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నాయని, తెలంగాణ సమాజం గమనిస్తుందని అన్నారు. రాజీవ్ యువ వికాసంతో యువకులకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని,దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని పేర్కొన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకమని, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను మరో మణిహారంలా తీర్చిదిద్దుతారని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు

# కలెక్టర్ నే మెప్పించిన బొమ్మనపల్లి విద్యార్థిని


**- బొమ్మనపల్లి పాఠశాలకు కలెక్టర్ ప్రశంసలు - తన జీవితంలో చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్న కలెక్టర్**



**తొలిసమయం, ఇల్లందు. టేకులపల్లి మార్చి 19 :** విద్యా రంగంలో భద్రాద్రి జిల్లాలో తాను ప్రయోగాత్మకంగా చేసిన బాలమేళా కార్యక్రమంలో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్ ద్వారా అమలు చేసిన రాయటం, చదవడం అనే సరికొత్త విధానం ద్వారా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన రెండో తరగతి విద్యార్థి గాయత్రి ప్రత్యక్షంగా వేదిక పై కథను చదివి వినిపించడంతో భద్రాది కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.భద్రాద్రి జిల్లా కేంద్రంలోని పాత కొత్త గూడెం లో ఉన్న జిల్లా విద్యా వనరుల కేంద్రంలో జరిగిన బాలమేళా ముగింపు ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నాటిక,పద్యం తో పాటు,గాయత్రి అనే రెండో తరగతి విద్యార్థిని చెప్పిన కథను విన్న తర్వాత కలెక్టర్ అమితమైన ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ బొమ్మనపల్లి విద్యార్థి గాయత్రి చెప్పిన కథ,విధానం తన జీవితంలో చిరస్థాయిగా గుర్తుండిపోయే ఘటనగా అభివర్ణించారు. విద్యారంగంలో తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత అమలు చేసిన మార్పులకు తగిన ఫలితం దక్కినందుకు తనకు ఎంతో సంతృప్తి గా ఉందన్నారు. టేకులపల్లి మండలంలో, బాలమేళాలో బెస్ట్ స్కూల్గా ఎంపికైన బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, శ్రీమతి ఎం.జ్యోతిరాణి ని ఆయన చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వరచారి,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్, %వీజూ% జగన్,బొమ్మనపల్లి స్కూల్ టీచర్ జర్పల పద్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్టలో మిస్ వరల్డ్ క్రిస్టినా

**తొలి సమయం హైదరాబాద్ మర్చి 20:**



చెక్ రిపబ్లిక్ మోడల్, మిస్ వరల్డ్ 2023 క్రిస్టినా పిస్కోవా హైదరాబాద్ వచ్చారు సాంప్రదాయ చీరకట్టు లో ఆమె యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ని దర్శించుకున్నారు. మే 7 నుంచి హైదరాబాద్ లో మిస్ వరల్డ్ 2024 పోటీలు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 20న నిర్వహించనున్న ప్రి లాంచ్ ఈవెంట్ లో పాల్గొనేందుకు క్రిస్టినా హైదరాబాద్ లో అడుగు పెట్టారు. హైదరాబాద్ ఘన చారిత్రత్మాక సంపద చార్మినార్, ఫలక్ నుమా ప్యాలెస్,చౌమొహల్లా ప్యాలెస్, గోల్కొండలను సందర్శించనున్నట్లు క్రిస్టినా తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన 120 మంది అందాల భామలు యాదగిరి గుట్ట స్వామిని దర్శించుకునేందుకు చాలా ఉత్సాహంగా ఉన్నారని టూరిజం కార్యదర్శి స్మిత సభర్వాల్ తెలిపారు. క్రిస్టినా లక్ష్మీ నరసింహ స్వామి వారిని సందర్శించుకుని, దేవాలయ ఆధ్యాత్మిక సౌందర్య సంపద చూసి ఆశ్చర్య పొందారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో ప్రపంచ దేశాలన్నీ తెలంగాణ వైపు చూస్తున్నాయని స్మిత సభర్వాల్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన మిస్ వరల్డ్ పోటీల్లో క్రిస్టినా 71వ టైటిల్ విన్నర్! 112 దేశాల మోడల్స్ తో పోటీ పడి ఆమె 2023 మిస్ వరల్డ్ టైటిల్ కైవసం చేసుకున్నారు

## దశదిన కర్మకు హాజరైన

## బారాస సోషల్ మీడియా మండల అధ్యక్షుడు

**చిల్ల రామకృష్ణ**



**తొలి సమయం దంతాలపల్లి మార్చి 19**

దంతాలపల్లి మండల కేంద్రంలో రొయ్యల సత్యనారాయణ ముదిరాజ్ తల్లి లక్ష్మి దశ దినకర్మ సందర్భంగా హాజరుకాడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ తల్లి లక్ష్మి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగింది. మరియు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈదురు శ్రీనివాస్, యాకయ్య శ్రీనివాస్ వెంకన్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కొనుగోలు వస్తువుపై రసీదు తప్పనిసరి

**జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ఇల్లందు మార్చి 19**

ఇల్లందు కరెంట్ ఆఫీస్ నందు గల ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం నందు అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని,ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వినియోగదారుల హక్కులు, బాధ్యతలు గురించి వివరించినారు, ముఖ్యంగా వినియోగదారులు ఏ వస్తువు కొన్న తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, ప్రతి వస్తువుపై తయారీ తేదీ మరియు ముగింపు తేదీ చూసుకోవాలని, ఆన్లైన్లో మోసాలు జరుగుతున్నందున ఆన్లైన్ వస్తువులపై కూడా రసీదు తీసుకోవాలని తెలిపినారు, రసీదు తీసుకోవడం వలన మనకు జరిగిన నష్టాన్ని కన్స్యూమర్ ఫోరంలో కేసు వేసి కంపెనీ దారులపై చర్యలు తీసుకొని నష్టపరిహారం పొందవచ్చని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, హాస్టల్ వార్డెన్ విద్యార్థినిలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఎస్ఐని సన్మానించిన ఎస్పీ రోహిత్ రాజ్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం మార్చి 19**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న విడుదల చేసిన గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో 502.5 మార్కులను సాధించిన ఎస్సై సందీప్ ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్,ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గ్రూప్ - 1 పరీక్షలకు హాజరయ్యి మంచి మార్కులు సాధించినందుకు గాను సందీప్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.సాధారణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కష్టపడుతున్న ఎస్సై సందీప్ కి భవిష్యత్తులో కూడా మంచి విజయాలను సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత... మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్
- 1500మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు





**ఏదులాపురం మున్సిపాలిటీ :**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1500మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%ఔ% ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పాలేరు నియోజకవర్గంలోని ఒక్కో మసీదుకు**
**రూ. లక్ష చొప్పున మంజూరు : మంత్రి పొంగులేటి**
మైనార్టీలు కోరిన అన్ని కోరికలు తీర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. కోరిక చిన్నదైనా, పెద్దదైనా వాటిని చిత్త శుద్ధితో నెరవేరుస్తామని తెలిపారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస్ అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఈ పథకంలో ముస్లిం మైనార్టీలకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 40నుంచి 45 మసీదులు ఉన్నాయని వాటి అభివృద్ధికి ఈ నెల 30న జరుపుకునే రంజాన్ పండుగకు ముందుగానే ఒక్కో మసీదుకి రూ. లక్ష చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కబర్ స్టాన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈద్గా ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గత ఏడాది వచ్చిన వరదల్లో తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వంతన పై చిక్కుకున్న కొంతమంది వరద బాధితులను రక్షించిన సుభానిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అతనికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు మార్చి 19**
పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాయపర్తి మండలంలో పలు గ్రామాలను సందర్శించి, అనారోగ్యం, మరణాలు మరియు కుటుంబ కలహాలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.. బాలునాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మయ్య నాయక్ గారి సతీమణి ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మైలారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గాడిపెల్లి సారయ్య గారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల వెంకన్న గారు ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెరికెడు గ్రామంలో రాజ్ మహ్మద్ గారి తల్లి మృతిచెందగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, మద్దతుగా నిలిచారు. రాయపర్తి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో బొమ్మల సతీష్ మరణించగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పత్రికా మిత్రుడు లక్ష్మణ్, మల్లేష్ అన్న గారు ఐత వెంకన్న గారు మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఎలాంటి సహాయం అవసరమైనా అందిస్తామని హామీ ఇచ్చారు.. కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మన నారాయణ గారి సతీమణి మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కొలనపల్లి గ్రామంలో సీనియర్ మహిళా కార్యకర్త వంగాల మారమ్మ గారు అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలి సేవలను ప్రశంసించారు..

## బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టబద్ధత

# కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**




**తొలిసమయం, ఇల్లందు. మార్చి, 19.**
మన దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ప్రభుత్వము బీసీల గురించి పట్టించుకోలేదని, దేశ చరిత్రలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం ప్రకటించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం నాడు అసెంబ్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, బీసీ సంఘాల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల క్రిందట రాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమం చేపట్టి, మేనిఫెస్టిలో ప్రకటించినట్లుగా 56.36% ఉన్న బీసీలకు విద్య ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి పూర్తిస్థాయిలో అమోధించి, ప్రతిపక్ష పార్టీలను అన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డికి బీసీలు రుణపడి ఉంటారని, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల ను అభివృద్ధి పరచే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు ఇదేవిధంగా పార్లమెంటులో ప్రతిపక్షాలు చిత్తశుద్ధితో బీసీ బిల్లును ఆమోదించేటట్లుగా కృషి చేయాలని పలికారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బత్తుల వీరబాబు, రాయల నాగ శంకర్ తురకబిక్ష%శీ%, చల్ల వీరన్న, బండి ఉపేందర్ బండి వీరన్న, బొమ్మ గాని వెంకన్న మామిళ్ల నరసయ్య మేకల మహేష్ బాబు, మంజుల రామకృష్ణ దేరంగుల తిరపయ్య చింతల వెంకయ్య, మరియు తదితర బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా బాలినేని నాగేశ్వరరావు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ మార్చి 19**



పాల్వంచ మండలం శ్రీకనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మతల్లి గుడి) ఆలయ కమిటీ చైర్మన్ గా బాలినేని నాగేశ్వర రావు, కమిటీ సభ్యులుగా చీకటి కార్తీక్, సందుపట్ల రమ్యారెడ్డి తో పాటుగా పలువురిని నియమిస్తు దేవాదయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తమకు ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి లకు ధన్యవాదాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.

## నూతన వరువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం తొర్రూరు మార్చి19**
పెద్ద వంకర మండలం అవుతాపురం గ్రామంలోని చాట్ల ఎల్లయ్య కుమారుడు చాట్ల సందీప్ -రవళి దంపతులను ఆశీరవ్యదించి బి ఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఇందులో పాల్గొన్న మండల నాయకులు మరియుఅవుతాపురంబి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి అయ్యగారు, కోట అశోక్ యాదవ్, బొమ్మరబోయిన కొమురయ్య, బెల్లంకొండ సోమనర్సయ్య, కమ్మగాని అశోక్, తాండల సోమన్న, గాదెరాజు యాకయ్య, కాసోజు వెంకటప్పయ్య, కాసోజు సోమన్న, మంకాల దయాకర్,గద్దల ఎల్లయ్య గద్దల యాకుబ్ (యాకయ్య ), చింత కర్ణాకర్, గద్దల నరేష్, గద్దల శోభన్,ఆలేటి నరేష్, అక్బర్, యాకుబ్ పాషా, బొమ్మరబోయిన రమేష్, కమ్మగాని సుధాకర్, కొండా ప్రభాకర్, కాసోజు నూతన ప్రసాద్, రాపాక రామూర్తి మరియు ముదిరాజ్ యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి కొనుగోలు వస్తువుపై రసీదు తప్పనిసరి

**జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి**

**తొలిసామయం, ఇల్లందు.మార్చి,19 :**



స్థానిక కరెంట్ ఆఫీస్ నందు గల ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం నందు అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఇల్లందు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా ఆజరై వినియోగదారుల హక్కులు, బాధ్యతల గురించి వివరించినారు. ముఖ్యంగా వినియోగదారులు ఏ వస్తువు కొన్న తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, ప్రతి వస్తువుపై తయారుచేది మరియు ముగింపు తేది చూసుకోవాలని, ఆన్లైన్ వస్తువులపై కూడా రసీదు తీసుకోవాలని తెలిపారు, రసీదు తీసుకోవడం వలన మనకు జరిగిన నష్టాన్ని కన్స్యూమర్ ఫోరంలో కేసు వేసి కంపెనీ దారులపై చర్యలు తీసుకొని నష్టపరిహారం పొందవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, హాస్టల్ వార్డెన్, విద్యార్థినులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందు ఎస్ఐ సందీప్‌ను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**తొలిసమయం, ఇల్లందు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లామార్చి 19.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న విడుదల చేసిన గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో 502.5 మార్కులను సాధించిన ఎస్సై సందీప్ గారిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు ఈరోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గ్రూప్ - 1 పరీక్షలకు హాజరయ్యి మంచి మార్కులు సాధించినందుకు గాను సందీప్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.సాధారణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కష్టపడుతున్న ఎస్సై సందీప్ గారు భవిష్యత్తులో కూడా మంచి విజయాలను సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పరామర్శ,

### కొడకండ్ల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

**తొలి సమయం కొడకండ్ల మార్చి 19**



కొడకండ్ల మండలం లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుక్కా, కిష్టయ్య అనారోగ్యంతో మరణించగ, ఈరోజు వారింటికి వెళ్లి భౌతిక దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికీ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించినారు,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూరరి శెట్టి అంజయ్య,కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు జంపాల శ్రీనువాసు,మండల సీనియర్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లుగ్రామ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితానికి తొలిమెట్ట పదో తరగతి

**డి.ఎస్.పి తిరుపతి రావు**

**పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి మెటీరియల్, ఫ్యాడ్ల పంపిణి**




**తొలిసమయం గంగారం మార్చి 19**

విద్యార్థి జీవితానికి తొలిమెట్ట పదో తరగతి అని మహబూబాబాద్ జిల్లా డి.ఎస్.పి తిరుపతి రావు అన్నారు.బుధువారం గంగారం మండలంలోని వివిధ గ్రామాలల్లో ఉన్నటువంటి పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి మెటీరియల్, ఫ్యాడ్లను మహబూబాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి తిరుపతి రావు మాట్లాడుతూ..పరీక్షల సమయంలో విద్యార్థులు మరింత విశ్వసంతో చదవాలని పదవ తగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని, ఈ సమయంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రధానంగా సమయం పాటించాల్సిన అవసరం ఉందని మనం ఎక్కడ పుడతామో, ఎక్కడ పేరుగుతామో మన చేతులలో ఉండదు, మనం ఏ స్థాయికి చేరుకోవాలనేది మాత్రం కచ్చితంగా మన చేతులోనే ఉంటుందని ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, గమ్యాన్ని నిర్దేశించుకొని ఇష్టంతో, కష్టపడి, కసిగా చేసినప్పుడు కచ్చితంగా విజయం సాధిస్తామన్నారు. మీరు మీ కుటుంబానికి ఎంత అయితే గౌరవాన్ని తీసుకురాగలిగారో, ముందు ముందు మీరు సాధించే విజయాన్ని మీ ఊరికి, మీ ప్రాంతానికి, మీ మొత్తం బంధుగణానికి గొప్ప గౌరవాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, పదవ తరగతిలో 10/10 విజయం సాధించాలన్నారు. మనం ఎంచుకున్న లక్ష్యాన్ని ఇష్టంతో కష్టపడితేనే విజయం సాధిస్తారని విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పి పరీక్షలు బాగా రాయాలని మనో ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమం లో గంగారం ఎస్సై రవికుమార్, హెడ్ కానిస్టేబుల్ గణపతి,నాగరాజు, వీరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యర్థులు లక్ష్యంగా రాజకీయ వేధింపులు

### ఇడి విచారణలపై విపక్ష నేతల ఆందోళన

**న్యూఢిల్లీ :** రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. తాజాగా టిడిపి నేత వర్ల రామయ్య జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు ఏడు గంటలకు పైగా ప్రశ్నించి, అరెస్ట్ చేయడం బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌ను లక్ష్యంగా చేసుకోవడం దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి వీరిని లక్ష్యంగా చేసుకుంది. బీహార్లో మహాకూటమి ప్రభుత్వం నుండి నితీష్ కుమార్ వైదొలిగి బిజెపి పంచన చేరిన మరుసటి రోజే ఇడి విచారణ పక్రియ ప్రారంభం కావడం గమనార్హం.

# ఇంటికి మహాలక్ష్మి ఆడపిల్ల : ఎస్సై రవికుమార్

**జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో**

**బేటీ బచావో" "బేటి పడావో" కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం**

**గర్ల్స్ ఫర్ బ్రైట్ ఫ్యూచర్ - జిల్లా మహిళా సాధికారత అధికారిని అరుణ**




**తొలిసమయం గంగారం మార్చి 19**

ఆడపిల్ల.. ఇంటికి మహాలక్ష్మి అని ఎస్సై రవికుమార్ అన్నారు. బుధువారం గంగారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం జిల్లా మహిళా సాధికారత అధికారిని అరుణ ఆధ్వర్యంలో "బేటి బచావో" "బేటి పడావో" కార్యక్రమం పై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించి ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా గంగారం మండల ఎస్సై రవి కుమార్ పాల్గొని ఈ సందర్భంగా ఎస్సై రవి కుమార్ మాట్లాడుతూ...బాలికల చదువు సమాజానికి వెలుగని, సమాజంలో స్త్రీ పురుష అసమానతలు తగ్గాలని బాల్య వివాహాలు అరికట్టడంలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు వారి తల్లిదండ్రులు పూర్తి బాధ్యతతో పాటు ప్రోత్సహించాలన్నారు. బాలికల చదువు సమాజానికి వెలుగులు నింపుతుందన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలన్నారు.

**గర్ల్స్ ఫర్ బ్రైట్ ఫ్యూచర్ - జిల్లా మహిళా సాధికారత అధికారిని అరుణ**

ఎంపవరింగ్ ద గర్ల్స్ ఫర్ బ్రైట్ ఫ్యూచర్ అంటూ బేటి బచావో బేటి పడావో అనే ఐదు ఉద్దేశాలను తెలుపుతుందని వివరించారు.అడపిల్లల లింగ నిష్పత్తిని పెంచడం, లింగ నిష్పత్తిని తగ్గిదలను అరకట్టాలని చెప్పారు. ఆడపిల్లలు మగ పిల్లలు సమాజంలో సమానమని తెలుపుతూ ఇద్దరికి కూడా సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. శిశు భ్రూణ హత్యలపై వివరిస్తూ హత్యలు జరగకుండా ముందుగానే చూసుకోవాలని, పిల్లలపై జరిగే అఘాయిత్యాలు జరగకుండా వాటిని తగ్గించడం, ప్రతి ఒక్క కార్యక్రమాల్లో గర్ల్స్ చైల్డ్ పాల్గొనే విధంగా చేయడం, గర్ల్స్ చైల్డ్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఆడపిల్లల ప్రాముఖ్యత ఎందుకు తగ్గుతుందంటే చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయడం ద్వారా భృణ హత్యలకు పాల్పడడం ద్వారా అఘాయిత్యాల వల్ల ఆడపిల్లలు, పసిపిల్లల మరణాలలు ఎక్కువైతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.ఆడపిల్లలు పసిపిల్లల మరణాలు తగ్గించాలని యూనిసేఫ్ 2018 సెన్సెస్ ప్రకారం 40% శాతం ఆడపిల్లలకు 18 సంవత్సరాలలోపు పెళ్లి జరుగుతున్నాయని వివరించారు. 12 శాతం ఆడపిల్లలు 17 సంవత్సరాల లోపు పెళ్లిలు జరుగుతున్నాయని, 15 సంవత్సరాలలోపు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు అవుతున్నా యని పేర్కొన్నారు.దేశంలో చూసుకున్నట్లయితే 23% ఆడపిల్లలను 18 సంవత్సరాల లోపు నిండకముందే పెళ్లిళ్లు అవుతున్నాయని దీన్ని 9% తగ్గించాలని బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశమన్నారు. ఎన్ హెచ్ ఎఫ్ ఎస్ 5 సర్వే ప్రకారం 2021 %-% 2022 సంవత్సరం గాను 25 సంవత్సరాల తర్వాత ఉన్న ఆడపిల్లలు 30% శాతం మంది కి పెళ్లిళ్లు అవుతున్నాయని, 18 సంవత్సరాలలోపు ఉన్న ఆడపిల్లలు 13% శాతం పెళ్లిళ్లు చేసుకుంటున్నారని, అలాగే 15 సంవత్సరాలలోపు ఉన్న ఆడపిల్లలు 12% శాతం మంది పెళ్లిళ్లు చేసుకుంటున్నారని వివరించారు. ప్రతి ఒక్క ఆడపిల్లలకు క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఉండాలని ఇవన్నీ ఉంటే ఆడపిల్లలు తప్పకుండా విజయాన్ని సాధిస్తారని అన్నారు.అనంతరం బేటీ బచావో" "బేటి పడావో కార్యక్రమ పోస్టర్లను పరిష్కరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్, ఉపాధ్యాయునులు, విద్యార్థులు,మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీకాయాల్లో రాణించిన నటులు అరుదు !






**తొలి సమయం హైదరాబాద్,**

సినీపరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి..అధికారం చేపట్టి, ప్రజల్లో ప్రభావం చూపిన వారు చాలా తక్కువ మందే ఉన్నారు. తమిళనాట ఎంజి రామచంద్రన్ ఇలా ప్రజల మనిషిగా నిలబడ్డారు. తరవాత జయలలిత కూడా అదేకోవలో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారు. చిత్రపరిశ్రమ నుంచే వచ్చిన కరుణానిధి కూడా తమిళ నాట ప్రభావం చూపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు కూడా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. తనకంటూ ఓ స్థానం ఏర్పరచుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చిరంజీవి కూడా ప్రజాప్రస్థానం పెట్టి తరవాత దానిని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. ఇప్పుడాయన తమ్ముడు పవన్ కళ్యాణ్ కూడా జనసేనతో ఎపిలో దూసుకుపోతున్నారు. అయితే ప్రజల్లో విపరీతమైన ప్రభావం చూపగలిగిన వారు చాలా తక్కువమందే ఉన్నారు. ప్రముఖ తమిళ నటుడు విజయ్ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించడంతో మరోసారి రాజకీయ సినిమా రంగం సంబంధాల అంశం తెరపైకి వచ్చింది. రాజకీయ పార్టీ స్థాపించిన మొదటి నటుడు విజయ్ కాదని, అలాగే ఆయనే చివరి వాడు కాదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావును రాజకీయాల్లో అత్యంత రాణించిన నటుడుగా చెప్పుకోవాలి. ఎన్‌టి రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడంతోపాటు వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారు. సినీ ప్రముఖులు రాజకీయాల్లోకి రావడ మనేది కొత్తేమీ కాదు. ఎందుకంటే సినిమాలకు, రాజకీయాలకు మధ్య అవినాభావ సంబంధం ఉంది. భారతీయ చిత్ర పరిశ్రమలో అనేక మంది నటులు రాజకీయరంగ ప్రవేశం చేసి, ప్రజాసేవ చేశారు. ముఖ్యంగా దక్షిణాదిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. వెండితెరను ఏలిన చాలామంది కథానాయకులు, తర్వాతి కాలంలో రాజకీయాల్లో నాయకు లుగా ఓ వెలుగు వెలిగారు. వారిలో కొందరు సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించి ప్రజల్లోకి వెళ్తే, మరి కొందరు ఇతర పార్టీలలో చేరి రాణించారు. మన దేశంలో అత్యధికంగా తమిళనాడు రాజకీయాల్లోనే సినీ తారల పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొత్త పార్టీ ప్రకటించ డంతో మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. అన్నాదొరై, ఏంజీఆర్, జయలలిత, కరుణానిధి, నుంచి కమల్ హాసన్, విజయ్ వరకూ.. రాజకీయాల్లోకి వచ్చిన తమిళ నటులు కొందరే తమ ప్రభావం చూపారు. కంజీవరం నటరాజన్ అన్నాదురై.. స్వతంత్ర భారత దేశంలో కొన్ని తమిళ సినిమాల్లో హీరోగా నటించ డంతో పాటు స్టోరీ, స్క్రీన్ ప్లే రైటర్‌గా కూడా వర్క్ చేశారు. పెరియార్ ఇ.వి.రామస్వామికి అనుయాయిగా పేరున్న ఆయన, ద్రవిడ కళగం పార్టీలో ఉన్నత స్థానానికి ఎదిగారు. ప్రత్యేక ద్రవిడ రాష్ట్ర ఉద్యమానికి, రాజకీయాలకు సినిమాలని వాడుకున్నారు. అయితే పెరియార్‌తో తలెత్తిన అభిప్రాయాభేదాల కారణంగా బయటకి వచ్చి, 1949లో 'ద్రవిడ మున్నేట్ర కళగం' (డిఎంకె) పార్టీని స్థాపించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా అన్నాదొరై చరిత్రకెక్కారు. నడిగర్ తిలకం' శివాజీ గణేశన్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. డీఎంకే పార్టీలో చేరిన శివాజీ.. అప్పట్లో తిరుపతి ఆలయాన్ని సందర్శించడంపై విమర్శలు రావడంతో బయటకు వచ్చి, తమిళ నేషనల్ పార్టీలో చేరారు. ఇందిరాగాంధీ హయాంలో ఆయన రాజ్యసభ సభ్యునిగా చేశారు. 1988-1989 కాలంలో సొంతంగా తమిళగ మున్నేట్ర మున్నాని అనే రాజకీయ పార్టీని స్థాపించారు. తమిళ సినీ రాజకీయాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యక్తి మరుదూర్ గోపాలన్ రామచంద్రన్. 1953 వరకు కాంగ్రెస్‌లో ఉన్న ఎంజీఆర్, అన్నాదొరై స్ఫూర్తితో డీఎంకేలో చేరారు. అయితే కరుణానిధి డీఎంకే నాయకత్వ బాధ్యతలు చేపట్టి సీఎం అయిన తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎంజీఆర్‌ను బహిష్కరించారు. ఆ తర్వాత అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం ఎఐడిఎంకె పార్టీని స్థాపించారు. 1977 - 1987 మధ్య కాలంలో రెండుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా చేసి, మరణించే వరకు ఆ పదవిలో ఉన్నారు. మరణానంతరం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది. ఎంజీఆర్ సతీమణి జానకి రామచంద్రన్ కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఎంజిఆర్ మరణం తరవాత సిఎం అయ్యారు. తరవాత ఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పురట్చి తలైవి జయలలిత తమిళ రాజకీయాల్లో పెను సంచలనమనే చెప్పాలి. అన్నాడీఎంకే కు ఏకైక నాయకురాలిగా ఎదిగారు. 1991 - 2016 మధ్య కాలంలో జయలలిత ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కొన్నేళ్ల పాటు సినీ అభిమానులను అలరించిన కెప్టెన్ విజయ్ కాంత్, 2005లో దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం అనే పార్టీని స్థాపించారు. 2011 నుంచి 2016 వరకు ప్రతిపక్ష నేతగా కూడా పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు కానీ, తన పార్టీని అధికారం లోకి తీసుకురాలేకపోయారు. విజయకాంత్ గత డిసెంబర్‌లో కన్నుమూశారు. సీనియర్ నటుడు శరత్ కుమార్ సైతం రాజకీయాల్లో ప్రవేశించారు. 2007లో తమిళనాడులో ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి అనే సొంత పార్టీని స్థాపించాడు. రాజకీయవేత్త కె. కామరాజ్ విలువలను పాటిస్తామని ప్రకటించుకున్నాడు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టారు. గత కొన్ని దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్న విశ్వ నటుడు కమల్ హాసన్.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నించి విఫలం అయ్యారు. సీనియర్ నటి ఖుష్బు గత 14 ఏళ్లుగా తమిళనాడు రాజకీయాల్లో ఉన్నారు. 2010లో డీఎంకేలో పార్టీలో చేరి, నాలుగేళ్లలోనే కాంగ్రెస్‌లోకి వచ్చి చేరారు. ఆ తర్వాత 2020లో బీజేపీలో చేరి, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. మరో సీనియర్ నటి గౌతమి సైతం పాలిటిక్స్ లోకి వచ్చారు. 1997 నుంచి భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్నారు. దివంగత కరుణానిధి మనవడు, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ కూడా రాజకీయాల్లో ఉన్నారు. గత ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి డీఎంకే పార్టీ భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఎంఎల్ఏగా గెలిచి తమిళనాడు శాసనసనలో అడుగుపెట్టారు. కోలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన దళపతి విజయ్ కూడా ఇప్పుడు పాలిటిక్స్ లో ఎంట్రీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా ప్రచారంలో ఉన్న వార్తలను నిజం చేస్తూ, ఫిబ్రవరి 2న 'తమిళగ వెట్రి కళగం' అనే పేరుతో సొంత రాజకీయ పార్టీని ప్రకటించారు. ఇకపోతే రాధా రవి, సీమాన్, టి. రాజేందర్, తంబి రామస్వామి, కరుణాస్, ఎంఆర్ కృష్ణన్ వంటి పలువురు సినీ ప్రముఖులు కూడా రాజకీయాలలో ఉన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101